# INTRODUCTION.

## పీఠిక.

ఇందలి యంశములను హెన్రీ వారెన్, (Henry Warren, K. L) గారి యుపన్యాసములనుండియు, వారు వ్రాసిన పుస్తకములనుండియు మిసెస్ మెర్రిఫీల్డును (Mrs. Merrifield) హెన్రీ ముర్రేయును (Henry Murray, F. S. A.) ఫిలిఫ్ ఎచ్ డెలమాట్టియును (Philip H. Delamatte) జే. డబ్ల్యు కార్మిఖేల్ను (J. W. Carmi-cheal) వ్రాసిన గ్రంథములనుండి తీసితిని. అందువలన నాగ్రంథకర్తలకు కృతజ్ఞుఁడనై యున్నాను.

ఇట్టిగ్రంథములు తెనుగుభాషయందు లేవు. లేవనియే చెప్పవచ్చును. ఇందుచేత నాలోపమును తీర్చుటకై యీ పుస్తకమును వ్రాయఁ గడంగితిని.

ఈపుస్తకము వరుసక్రమముగా చదువుటకు పనికిరాదు. కృషిచేయుచు చిత్రలేఖనమునందు దారి తెలియక వచ్చినవారికే యీ చిన్నగ్రంథ ముపయోగపడును.

చిత్రలేఖనము నేర్చుకొనువారికి ఏభాషాజ్ఞానము నక్కఱలేదు. చదువనేరనివారును విద్యయందు ప్రవీణు లగుచున్నారు. పండితులు కూడ అట్లుండకపోవచ్చును. అందువలన నీగ్రంథమును సాధ్యమైనంత సులభశైలిని రచించితిని. నేను పండితుఁడను కాను. ఈవిషయమున పాండిత్య మనావశ్యకము. అందువలన నాంధ్రభాషాపండితులు నాయందు కినుకబూనకుందురుగాక!

ఈగ్రంథమును చదువువారి కొకమాట. ఒకపర్యాయము చదివి యేమో [illegible] దినదినము ప్రతియంశమును జాగ్రత్తగ గమనించి అనుభవమువలన ప్రవీణులు కావలెను. ఆంధ్రసోదరులు [illegible] లోకమంతటను వ్యాపింపఁజేయుదురుగాక.

ఆంగ్లేయభాషయందు దొరకు అనేకపదములకు సరియైనవి తెనుగునందు లేవు. నాకు సరియైనవి కల్పించుటకు కొంతయు ప్రయత్నించితిని కాని నిష్ప్రయోజనమైనది. ఆంధ్రభాషాజ్ఞానులును, అనుభవశాలులును ఇట్టివానిని కల్పించి నాకు తెలియఁజేసినయెడల రెండవకూర్పునందు సవరించుకొనెదను. ఈగ్రంథమునందు దొరకు తప్పులను కనిపట్టి తెలియఁజేసినయెడల సవరించుకొని వారికి కృతజ్ఞుఁడనై యుందును.

ఈవిద్యయం దభిరుచి కలిగించిన నామిత్రులును [illegible] మ. రా. రా. శ్రీ., [illegible] ఇచ్చటనున్న యున్నతపాఠశాలయందు ప్రధానోపాధ్యాయులుగ నున్నవారును, [illegible] మ. రా. రా. శ్రీ., [illegible] రామదాసు పంతులు, బి.ఏ., గారికిని, ఈపుస్తకమును [illegible] శాస్త్రపండితులుగు మ. రా. రా. శ్రీ. [illegible] వేంకటరావుపంతులు, బి.ఏ., [illegible] ఈగ్రంథమును వ్రాయుటయందు నాకెంతేని సహాయముచేసిన నాస్నేహితులకు [illegible] నేనెంతయు కృతజ్ఞుఁడను.


ఈచిత్రలేఖనమందు మిక్కిలి యభిరుచిగలవారును, సంస్కృతాంధ్రగ్రంథము లనేకములు ప్రకటించి ఆంధ్రదేశమునకు మహోపకారము నొనర్చినవారును, చెన్నపురి: వావిళ్ల. రామస్వామి శాస్త్రులవారి పుత్రులగు శ్రీ వావిళ్ల. వేంకటేశ్వరులుగారి ప్రోత్సాహమున నేనీగ్రంథమునకు పూనుకొన్నవాఁడను కాన వారికి నాకృతజ్ఞత నెల్లడించుచున్నాను.


జయపురము,
30-1-1918.


ఇట్లు విన్నవించు
భాషాసేవకుఁడు,
**తలిసెట్టి. రామారావు,**
గ్రంథకర్త.

# చిత్రలేఖనము.

ఈపేజీముననే జంతువులను వ్రాయించవలెను. **2** పటములు.







**2**


## రెండవ ప్రకరణము.

కొంచెము చేయి కుదిరినతరువాత రెండు చేతులతోను వ్రాయుట నభ్యసింపవలయును.


**3**—1 & 2 పటములు


ఇవి చక్కగ వ్రాయగలిగినతరువాత నీడిగుణము హరించినవి రెండు చేతులతో వ్రాసి చక్కగ నున్నను.

**3**—3 & 4 పటములు.

1 

2 

3 



**3**

## నాల్గవ ప్రకరణము.

వృక్షములు:— మొదట మెత్తని పెన్సిలును తీసికొని చెట్టుయొక్క ఏభాగమునందు ఎక్కువనీడ యున్నదో దానిని వ్రాసి పిమ్మట వెలుతురు పడుచున్న భాగములను వ్రాయవలయును. తరువాత కొమ్మలు పైకెదిగినట్టుల జాగరూకతతో వ్రాయవలెను. పిమ్మట మొండెమును చిత్రింపవలెను. **6**—1 చూడుము.




కొన్నికొన్ని సమయములయందు కొమ్మలు కానరావు. వీనిని వ్రాయుటయందు జాగరూకత గలిగియుండవలెను. చెట్టుయొక్క మొండెము మిగుల పెద్దదిగ నుండి కొమ్మ లంతకంతకు సన్నమైపోవును. **6**—2 చూడుము.

అనేకజాతుల చెట్లున్నవి. మఱ్ఱిచెట్టు పొట్టిగను దట్టముగను ఉండును. మునగచెట్టు పొడుగుగ నుండును. కొన్ని చెట్లయం దచ్చటచ్చటమాత్రము ఆకు లుండును. కొన్ని చెట్లయొక్క కొనయందే ఆకు లుండును. వివిధజాతుల చెట్లను వ్రాయుటయందు వానివాని స్వరూపును ప్రదర్శించుచు వ్రాయవలెను. **6**—3 & 4 చూడుము.

తుప్పలయొక్క మొండెము కానరాదు.

**6**—5 చూడుము.

దూరమున నున్న చెట్లసమూహమునందు కొమ్మలు కాని విడి విడి చెట్లు కాని కానరావు. **28**— చూడుము.

ఆకు లనేకవిధములు. బాలురకు చేతి కొలదిగా నిచ్చి దాని రూపమును వ్రాయింపవలెను. పిదప బాలుర కిచ్చిన తరువాత కొమ్మలను వ్రాయవలెను. **7**— చూడుము.




## ఐదవ ప్రకరణము

వెనుకనున్న వస్తువు దాని ముందున్నదానిచే కొంత వఱకు కప్పఁబడునట్లుయిదివరకే చెప్పియుంటిని. ఇది అన్నివిషయములందును నిజముకాదు. అద్దముయొక్క వెనుకనున్న వస్తువుకూడ కనఁబడును. కాని అద్దమును వ్రాయుటయందొక కష్టమున్నది. దానియందు ప్రకాశము ప్రతిఫలించును.

8—1 చూడుము.

చంచలము లేనినీటిని వ్రాయుట కష్టము. దానివెనుకను మఱియొక వస్తువునుంచి నీరచట నున్నటుల కనఁబడునట్లు చేయవచ్చును.

8—2 చూడుము.



8

8—2 సంఖ్యగల బొమ్మలో నొకచేఁపయున్నటుల సులభముగ తెలియును. చేప పైకెగయునప్పుడుకాని నీటిపయి లేచినప్పుడుకాని నీటిని చంచలింపఁజేయును. ఇటుల వ్రాసినచ్చట నీరున్నటుల స్పష్టముగ తెలియును.

కొన్ని సమయములయందు దట్టముగా లేనప్పటికిని నీటియొక్క వనిఁబట్టి యచ్చట జలమున్నటుల తెలియును.

సూర్యుని వెలుతురునుబట్టి వస్తువుల రంగు మారుచుండును. తీవ్రముగ నెండ కాయుచున్నప్పుడును, మబ్బు వేసినప్పుడును, రాత్రియందును వివిధవిధముల వస్తువులు కానఁబడుచుండును.

## ఆఱవ ప్రకరణము.

పక్షులకును ముక్కు, కాళ్లు, మొదలగునవి యుండును; కాని వానియొక్క రూపములనుబట్టి యిదికాకి, ఇది తెల్పఁగలము.

8—3 చూడుము.

# మూఁడవ భాగము.

# ప్రదేశ చిత్రలేఖనము.

## మొదటి ప్రకరణము.

మన నేత్రములు గొప్ప యంత్రములు. ఇవి లేక జీవనమెందుకు? మనుజులు తమ చాకచక్యమును బట్టి వీని నుపయోగించెదరు. ఒక మూర్ఖుని యొక్క నొక సుప్రసిద్ధ చిత్రమును జూచినయెడల "ఇది బాగుగ లేదు. రంగులు దట్టముగ నుండిన బాగుగ నుండును" అనును. దానినే యొక చిత్రలేఖకుని యొక్క మంచి నేత్ర మెంతో ప్రశంసించును.

మనమేదైన ప్రదేశమును (Landscape) చిత్రింపవలెనన్న చాల జాగరూకతతో నొక దృశ్యము (Scene) ను ఎంచుకొనవలెను. అది చూచుటకు కాంతికరముగ నుండవలెను. ఇందుకు మనుజునకు చిత్రలేఖనాభ్యాసము ముఖ్యము. మనయభ్యాస మెక్కువైనకొలది మంచి దృశ్యములను ఎంచుకొను శక్తి గలుగుచుండును.

మనమేదైన చూచునప్పుడు ఒక గుంపుగ నీ దృశ్యము దృగ్గోచరమగును. **18** చూడుము.



**18**

కాని మనము దీనిని వ్రాయునపుడు మొదట దృష్టి నట్టిపుగోతను నుంచవలెను. దానింబట్టి మనము చిత్రమును వ్రాయవలెను. ఈగీతకు పైనున్న వస్తువులు దిగువ భాగము కావలెనను గాక పైభాగము కావలెను. దానికి దిగువనున్న వస్తువులు పైభాగము ప్రధానముగ కావలెను. అందువలన నీగీత చాల ముఖ్యమైనది.

**18** చూడుము.

వ్రాయునపుడు పెద్దవస్తువులను మొదట వ్రాయవలెను. తరువాత చిన్నవస్తువులను లిఖింపవలెను. ఇవన్నియు వ్రాసిన తరువాత వెనుకభాగము (Background) ను వ్రాయవలెను.

మనకు దగ్గరనున్న వస్తువులు పెద్దగ కానిపించును. దూరమున నున్న వస్తువు లంతస్పష్టముగ కానిపించవు. దీనింబట్టి మనము వ్రాయుటకష్టము సామాన్యమైనదుకు. ఇంకొక సంగతి గమనింపవలసియున్నది. ఒకప్పుడు దూరము నందున్న వస్తువుయొక్క గట్టితనము తెలియును. కాని దూరమున నున్న వస్తువులయొక్క రంగులు కానిపించకపోవచ్చును. అందువలన నట్టివి వ్రాయుటయందు బహుజాగరూకతతో నుండవలెను.

మన మొక్కచిత్రము నూహించి వ్రాయుటయందు పెక్కుతప్పిదములను జేసెదము. ఇంగ్లాండుదేశమునందు ఓకు (Oak) వృక్షములు మొలచును. ఆఫ్రికాయందు ఖర్జూరపుచెట్లు పెరుగును. నెమలి ఇండియాదేశపు పక్షి. అట్టిసందర్భమునం దోకుచెట్లమధ్య నొకఖర్జూరపుచెట్టు నుంచి దానిమీద నొకనెమలిని కూర్చుండబెట్టినయెడల హాస్యాస్పదము. సందర్భానుసారముగ వ్రాయవలెను. ఆఫ్రికాదేశముయొక్క బొమ్మను వ్రాయునప్పుడు ఏనుగు లేక సింహమును దానియం దుంచెను, ఖర్జూరపువృక్షములు వ్రాసిన బాగుగ నుండును. కాని అచ్చోటలయందు వర్షము తక్కువ. ఆదేశములయందు సూర్యుడు తీక్ష్ణముగ ప్రకాశించును. అందువలన నచ్చట సూర్యుడు ప్రకాశించునప్పు డొకమనుజుఁడు చలిచే బాధపడుచున్నటుల వ్రాసిన నసంబద్ధముగ నుండును.

వీటికి కాడలు లేవు. ఈపుష్పములు శాఖల కంటియుండును. ఒక్కొక్కటి యొక్కొక్క పుష్పమందు నిక్షేపింపఁబడియుండును. ఈపండ్లు పక్వముగాకముందు ఆకుపచ్చగను, పక్వమైనతరువాత ఎఱుపుగ నుండును.

ఊడలు:—ఈయూడలవలననే మఱ్ఱిచెట్టు పెద్దదిగ పెరిగి పెద్దభవనమునకు పోల్చఁబడుచున్నది. కొమ్మలనుండి యూడలు క్రిందికి సన్నముగ పెరుగును. ఇవి భూమికి తాకునప్పటికి బలముగ నభివృద్ధిపొందవు. తరువాత భూమిలోనికి పెరిగి వేళ్లవలె గట్టిగ నాటుకొనును. పిమ్మట నేచెట్టునుండి యవి పెరుగునో యాచెట్టుకొమ్మ, సరికిని విఱిచివేసినప్పటికిని ప్రత్యేకవృక్షముగ నభివృద్ధిఁబొందును. ఇట్లనే అనేకయూడలు పెరిగి చెట్టు నెంతో యభివృద్ధి నొందించును. ఈవిధముగనే యొకరాజ్యముయొక్క వివిధభాగములు అభివృద్ధినొంది మాతృదేశము నభ్యున్నతస్థితికి తేవచ్చును. కొన్నిసమయములందు దీనియూడలవలెనే మాతృదేశముతో సంబంధమును విడిచికొని స్వాతంత్ర్యజీవనము సలుపును. ఈయూడలు స్తంభములకును, ఆకులు కప్పునకును పోల్చఁబడినవి. ఈభవనము మనుజులకు నివాసయోగ్యమా యీచెట్లు బాటసారుల కట్టులనే యుండును. గొప్పరాజ్యములను పెద్దభవనములను పోల్చఁబడిన వృక్షరాజము మనదేశమునందు పెరుగుటవలన మనము గర్వపడవలసినదే!

ఈచెట్టును ఎగరాకనిలో చిత్రించినయెడల భవనమువలె కానవచ్చును. అలసిన బాటసారులకు నీడనిచ్చిన యీచెట్టుయొక్క ఛాయను బాగుగ ప్రశంసింపవలెను. దీనిక్రింద నొకబాటసారి శ్రమ దీర్చుకొనుచున్నట్లు వ్రాసిన నెంతయో చక్కగ నుండును.

మామిడి చెట్టు.

ఈచెట్టుయొక్క నామము లోకప్రసిద్ధమే కదా! దీనిపండ్లను భక్షింపనివారుందురా? ఈవృక్షములు హిందూదేశమునందు లెక్కకు మిక్కిలిగలవు. ఇవి సాధారణముగ సమూహములుగ నుండును. ఒక్కచెట్టు విడిగా కానవచ్చుటయరుదు. మనుజులు దీనిఫలములను తినుట కనేకచెట్లు నొకతోఁటగ నాటెదరు. అందువలన మన దేశమునందు మామిడితోఁపు లనేకములు కలవు.

ఈచెట్టును మఱ్ఱిచెట్టువలె నలుదిక్కుల వ్యాపించును. దీనికి యూడలు లేవు. అందువలన నిది మఱ్ఱిచెట్టంత పెద్దది పెరుగలేదు. నల్లవృక్షపుకొమ్మలవలెనే దీనిదిగువకొమ్మలును భూమికి సమాంతరముగ పెరుగును. కొన్ని సూటిగ నాకాశమువైపునకు వ్యాపించును. ఈవృక్షపుకొమ్మలయందనేకగుంపు లుండును. దీనిబెరడును మఱ్ఱిబెరడువలెనే కఠినముగా నుండును. దీనిపైని నాను లేదుకాని నల్లవృక్షము నాను అంత లోతుగ నుండును. మఱ్ఱిచెట్టుయొక్క కొమ్మలు వంకరటింకరగ నుండును.

ఆకులు:—మామిడియాకు సాధారణముగ ఒకటిన్నర అంగుళము వెడల్పును, ఎనిమిదిఅంగుళముల పొడవును గలిగియుండును. వీటికాడలను పొట్టిగను ఆకుపచ్చమిశ్రిత పసుపురంగుగ నుండును. ఈయాకులు చదునుగ నుండవు. కొన్నిసమయములందు లోపలికి ముడుచుకొనియుండును. వీటిరంగు గాఢమైన ఆకుపచ్చ. చెప్పవలెనని. ప్రతిఆకుయొక్క క్రిందిభాగముకంటె మీఁదిభాగము చిక్కనైనరంగును గలిగియుండును. సూర్యునివైపునకును, క్రిందిభాగము భూమివైపునకును తిరిగియుండును.

వసంతకాలమునందు దీనిదిక్కు చూచుట కత్యానందముగ నుండును. వీటి చిగిర్చుకాలమునందు కొన్నిమామిడిచెట్లు జల్లిబట్టను దాల్చియుండును. ఆకుపచ్చ కొన్నిచెట్లు సగము చిగిర్చును. మఱికొన్ని చిగిర్చవు. అందువలన వసంతకాలము రంగులను కలిగియుండును.

పుష్పించుకాలమునందిది యెట్లు కానవచ్చునో కొంచెము చూతము. చిగిర్చిన చెట్లు చిగిర్చవు. అందువలన సంపూర్ణముగ పుష్పించినచెట్టునందొకయొత్తిడియాకైనను

ముఖమునందలి వివిధభాగములు స్పష్టముగ కనబడునో యట్టివానిముఖమును పూర్ణముగ వ్రాసిననే బాగుగ నుండును. కారణ మేమన: పూర్ణముఖమును వ్రాసినయెడల వదనమునందలి యంగవికారము చాలవఱకు కప్పుపడిపోవును. సాధారణముగ కొంచెము ప్రక్కకు తిరిగియున్నముఖమును చిత్రించెదను. ఏలయన: యిట్టిచిత్రమునందు పూర్ణముఖమును, ప్రక్కకున్న ముఖమును ప్రదర్శింపవచ్చును.

**33**—1లో చెప్పిన యాకారము నెంచుకొనుటకు మిగుల జాగరూకత వహింపవలయును. ఎటువైపునకు త్రిప్పినటుల చిత్రించవచ్చును. కాని ఏవైపునకు త్రిప్పినటుల వ్రాసినయెడల సౌందర్యముగ నుండునో చూచుకొనవలెను. దీనికి నేను చెప్పుకారణ మిది. ప్రతివానిముఖముయొక్క రెండువైపులు నొకేవిధముగ నుండవు. ఒకవైపు మఱియొకవైపుకంటె సౌందర్యముగ నుండును. ఈసౌందర్యమున్నవైపునే మన మెంచుకొనవలెను.


ఒకముఖముయొక్క యాకారమును చూచిన చాలదు. తలయొక్క స్థలమునుకూడ చూడవలయును. తల వెండ్రుకలే ముఖమునకు సౌందర్యము నిచ్చును. అందువలననే మనము క్రాపింగులను, గేరాలను ఉంచెదము. స్త్రీలు కురుల నెంతో యానందముతో పెంచెదరు. వారు జడను వేయుదురు. జుట్టు ననేకవిధములు కట్టెదరు. యూరోపా దేశపుస్త్రీలు జుట్టు ననేకతరగతుల వంగునటుల చేసెదరు. కేశరోజములు ముఖమునకు సౌందర్యము నిచ్చునని కదా మనము వాని నలంకరించెదము. అందువలన తలయొక్కనునుపు చాలముఖ్యమైనది. తల యేస్థలమం దుంచిన బాగుగ నుండునో చిత్రలేఖకుడు చూడవలెను. ఇది వయస్సునుబట్టియు, జాతినిబట్టియు, ముఖవర్చస్సును బట్టియు ఉండును.

చేతులు యిట్టిచిత్రములకు చాలసౌందర్యమును కలుగజేయును. సక్రమముగ చూచి వీటిని వ్రాయుట యవసరము లేదు. చిత్రకారుని యిచ్ఛప్రకారము హస్తములను సౌందర్యముగ వ్రాసి చిత్రమునకు వన్నె తేవచ్చును. రేఫేల (Raffaelle) చిత్రకారుని యుద్దేశముప్రకారము రెండుచేతులను వ్రాయుటయే మంచిది. చిత్రలేఖకుని బుద్ధికుశలతనుబట్టి వీనిని వ్రాయవచ్చును. రెండుచేతులు యేమియును చేయకుండునటుల సంతృప్తినొందడు. వస్తువుల వ్రాయునపుడే వైవిధ్యములను వన్నిటిని గనుపింపవలెను. సాము రింగులు వేసినతోనపాతి విచారించినయెడల లాభమేమి? చేతులు కాలినతోనపాతి నాకులకు వచ్చిన స్వర్గమేదా?

దుస్తులు:—దుస్తులు నాగరికతనుబట్టి ప్రతినిమిషమును మారుచుండును. మనము యెట్టి నాగరికతను పోషించెదమో దుస్తుల నటులనే యతిజాగరూకతతో ధరించెదము మంచి మంచి వస్త్రములు లైనవస్త్రములను నేసి కొనుటకు సదా కోరుచుందుము. ఇట్టిసౌందర్యమును కలుగజేయు బట్టలనుపయోగించు మనము కొంచెము నేర్చుకొనవలసియున్నది. దుస్తులతీరు ప్రతినిమిషమునను మారుచుండును. ఇప్పుడు మనకు సౌందర్యముగ కనబడునవి యింక పదిసంవత్సరములపిమ్మట వికారముగ కానవచ్చును. ఇంతకుముందు దుస్తులతీరెట్లుండెనో కొంచెము చూచిన మంచిది. వివిధకాలములయందు మనుజు లెట్టిబట్టలను ధరించియుండిరో వ్రాయవలసియుండును.

మనహిందూదేశము బాల్యదశయం దుండినప్పుడు మనుజులు అడవులలో నివసించి ఆకులను ధరించుచుండెడివారు. వారనేకవిధముల నభివృద్ధిజెంది వస్త్రములను నేయుట కనిపెట్టిరి. ప్రథమమున కౌపీనములను ధరించి పిమ్మట వస్త్రము నొకదానిని కట్టి దేహము నొకబట్టతో కప్పుకొనుచుండిరి. పిమ్మట పట్టువస్త్రములను నేయ మొదలిడిరి. ఆహా! ఆకాలమునందు హిందూదేశ మెంతయభివృద్ధియం దుండెను? అన్నిదేశములకును, విలువగల వస్త్రముల నెగుమతి చేయుచుండెను. కాని వారు మనవలె కోటులను, షర్టులను, పంట్లాములను పరదేశములయందు నేయబడు బట్టలను ధరింపలేదు. వారుగాక మనమా దేశభక్తులము? గ్రీకులువచ్చియాత్ర మనవస్త్రములయందు

*N.B.*—ఈ **33**-వ పటమును 39-వ పేజిలో 4-వ పంక్తి పైన నున్నటుల దలంపవలయును.



**33**

దుస్తులయందలిఛాయను బాగుగ ప్రదర్శించుటకు గాను రెంబ్రంటు (Rembrant) గారు నలుపువస్త్రము లను సాధారణముగ చిత్రించుచుండిరట. అందువలన గొప్ప చిత్రకారులచే చిత్రింపఁబడిన పటములను మనము సదా పరిశీలించుచుండవలెను. **34**—చూడుము



వెలుతురు :—చిత్రకారులు ... రును వెళ్లకూడదు. ఇట్టిగదులు కొకదె కిటికీయును ఉండవలెను. చిత్రింపను మూయఁబడి యుండవలెను. కిటికీద్వారా చాలును. ఇటుల చేసినయెడలగాలియు లోనికిరాఁజాలవు.

ఈగదికి ఉండుకిటికీ ఆఱుఅడుగుల లెను. అచ్చటనుండి వచ్చువెలుతురెచ్చో మునందు చిత్రకారుఁడును, వ్యక్తియు కూర్చుండియుండవలెను. వ్యక్తియొక్క ముఖముపై వెలుతు యెడల ముక్కును బాగుగ చిత్రించవగును. ఛాయను దట్టముగ చిత్రించవలసి యుండును. అందు నలుపుగ నుండిన నీఛాయయొక్క గాఢత కొంతవఱకు తగ్గిపోయి చిత్రమునకు ... సౌందర్యమ చిత్రములయందిట్టివి మనము సాధారణముగ చూచుచుందుము. చిత్రకారుని ఎడమవైపునుండి ... నటుల చూచుకొనవలెను. ఏలయన : కుడిచేతిఛాయ కాగితముపై పడదు. అందువలన చిత్రే

తరువాత పెదవులకు చిందూరరంగును, గులాబిరంగును పూయవలెను. పిమ్మట జుట్టునకు రంగువేయవలయును. తెల్లనిబట్టదగ్గర నున్నచర్మమును కోబాల్టుతోను, సిపియాతోను చిత్రింపవలెను.

ఇంతటితో మొదట రంగులను వేయుట పూర్తియయ్యెను. వీటియందేమైన తప్పు లున్నయెడల యింక ముందు రంగులు వేయుట వృథాయగును. అందువలన జాగరూకతతో బాగుగ నున్నదో లేదో గమనించి తృప్తి పొందవలెను.

తరువాత తేలికయైనఎఱుపురంగును మీఁదినుండి క్రిందికి కండ్లుతప్ప తక్కినముఖ మంతటికిని పూయవలెను. పురుషులముఖమునకు ఇండియాఎఱుపుతోను కూడ చిత్రించవలసియుండును. మొదటిరంగు బాగుగా ఆరినతరువాతనే యీరంగు వేయవలెను. లేనియెడల చిత్ర మంతయు చెడిపోవును.

రెండవ తరగతి :— తేలికయైనఎఱుపుతో నొసటిమీఁదిఛాయను చిత్రింపవలెను. పిమ్మట కంటెసద్దను, తేలికయైనఎఱుపురంగును కోబాల్టును కలిపి రంగును వేసి ఛాయయొక్క అంచును కోబాల్టుతో దిద్దవలెను. కంటియొక్క మీఁదిఅంచును తేలికయైనఎఱుపురంగుతో చిత్రింపవలెను.

అన్నిఛాయలయొక్క యంచు గ్రేవర్ణముగ నుండునని మాత్రము జ్ఞాపకముంచుకొనవలెను. దీనికి నిదర్శనమును చెప్పెదను. ఒకతెల్లనికాగితముపై నొకతెల్లనిపెన్సిలు నుంచినయెడల దానిఛాయ దట్టముగ నుండును. ఈఛాయయొక్క అంచున గ్రేవర్ణపుగీతను చూడనగును. ఈగీత పగటిపూట బాగుగ కనఁబడును. దీపము వెలుతురునం దంతచక్కగ చూడలేము.

పిమ్మట బుగ్గలకు వెర్మిలియనును, గులాబిరంగును జాగ్రత్తగ సద్దవలెను. కంటికిని బుగ్గలకును మధ్య నుండు ఎత్తైనస్థలమును బాగుగ చూపవలెను. ఈరంగును కణతలవద్దను వేయవలసియుండును. పిమ్మట నొసటికిని ముక్కు-
వని నీలిరంగును వేసి ఛాయను ప్రదర్శింపవలెను.

కోబాల్టును, ఆకుపచ్చను కలిపి కంటిదగ్గఱ రంగును వేయవలెను. క్రిందిదవడపై నీలితో నొత్తుపల్ల వపు... పిమ్మట నీలిరంగుతోనే కణతలకు రంగును అద్దవలెను. కాని యీరంగులన్నిటిని వేయునపుడు మఱచిపోరాదు. ఈరంగులను వేయుచు తెల్లగ కనఁబడు భాగములను విడిచిపెట్టి నాటి కనుగుణ చేయవలెను.

భాగమును చిత్రించుట కిదియే సమయము. ఏలయన : దీనిరంగునుబట్టి ముఖమునకు వేసినరంగు మారుచుండును. ఇదివఱకు వెనుకభాగము తెల్లగ నుండెను. అందువలన ముఖముయొక్క రంగు బడుచుండెను. ఇప్పు డున్నదో వెనుకభాగము నలుపుగనో, ఎఱుపుగనో, నీలిగనో, గ్రేవర్ణముగనో యుండును. ఈపట్టమైన రంగులదగ్గఱ ముఖముయొక్క రంగులదట్టమంతయు మాయమైపోవును.

లనుగుఱించి తరువాతను నేర్చుకొనవచ్చును కాని యిప్పుడు కొంచెము కావలెను. ముఖ్యముగా నీలిమ శియనారంగుమిశ్రితమైననీలిరంగును వేండిక్కబ్రౌనుమిశ్రితమైననీలిరంగును ఉపయోగించెదరు. పలుచని రంగును వేసి దట్టము చేయవచ్చును. ఈభాగమును సమముగా వేయ నక్కఱలేదు. టుగనే చిత్రింపవలెను. ముఖమున కేవైపున ఛాయ దట్టముగ నుండునో ఆవైపున పలుచగను, పున దట్టముగను రంగును వేయవలెను.

రూకు ముఖమును చిత్రించుటకు పూనుకొందము. గడ్డమునకు పసుపును, తేలికయైనఎఱుపురంను. ఈరంగుతోనే కొంచెము కంటిదగ్గఱను వేయుట మంచిది. గ్రేరంగుతో కంటిగ్రుడ్లకు వేసి య్యవలెను. పిమ్మట పెదవులకు వెర్మిలియనును, గులాబిరంగును వేసి అచ్చట నిదివఱ కున్నరంగును

